MediaTAR
...Tracking, Analysis & Reportage

| | | | |
|---|---|---|---|
| **PUBLICATION** | Andhrajyoti | **DATE** | 11.02.2019 |
| **EDITION** | Bangalore | **PAGE NO** | 03 |
| **HEADLINE** | Ultimate aim of Education is not Employment, but Empowerment & Enlightenment, says Honourable Vice President of India, M. Venkaiah Naidu | | |

ఆర్థిక నేరగాళ్లకు

# ఆశ్రయం ఇవ్వొద్దు!

## ప్రపంచ దేశాలకు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపు

- పాత్రికేయానికి నియమావళి ఉండాలని హితవు
- విద్య లక్ష్యం ఉద్యోగం కారాదన్న వెంకయ్య



ఉపరాష్ట్రపతి వెంకయ్యకు జ్ఞాపిక బహూకరణ

బెంగళూరు, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): ఆర్థిక నేరగాళ్లకు ఆశ్రయం కల్పించొద్దని ప్రపంచ దేశాలకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం 'ది హిందు' ఆధ్వర్యంలో బెంగళూరులో నిర్వహించిన సదస్సులో వెంకయ్య మాట్లాడుతూ.. ఆర్థిక నేరగాళ్ల కారణంగా పారిశ్రామిక, వాణిజ్య రంగానికి చెడ్డ పేరు వస్తోందన్నారు. వీరికి ఆశ్రయం కల్పించడం వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అసలు ఇలాంటి వారిని పారిశ్రామికవర్గాలే తరిమికొట్టేలా ఐక్యంగా వ్యవహరించాలని సూచించారు. ఆర్థిక నేరగాళ్లకు ఆశ్రయం కల్పించకుండా ప్రపంచ దేశాలు ఒప్పందం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇక, దేశంలో మీడియా కొన్ని కథనాలు, వార్తల విషయంలో ఏకపక్షంగా వ్యవహరిస్తోందని చెప్పారు. వాణిజ్య, రాజకీయ కోణంలోనే కొన్ని మీడియా సంస్థలు పనిచేస్తున్న దుస్థితి ఏర్పడిందన్నారు. కొన్ని మీడియా సంస్థలు సంచలనాలకు వేదిక కావాలనే కుతూహలం ప్రదర్శిస్తున్నాయన్నారు. పాత్రికేయ గౌరవాన్ని మరింత ఇనుమడింప జేసేందుకు ప్రవర్తనా నియమావళిని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాగా, జీవితంలో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విద్య ఉపయోగపడాలని, అంతేగాని ఉద్యోగం కోసమే చదువు అనడం సరైన విధానం కాదని ఉపరాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. ఆదివారం బెంగళూరులోని సీఎంఆర్ యూనివర్సిటీ ప్రాంగణంలో హాస్టల్ బ్లాక్‌ను ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నేర్చుకున్న విద్య ద్వారా ఉద్యోగాలు సృష్టించే సామర్థ్యాన్ని పెంచుకోవాలని, ఆ దిశగా విద్యాసంస్థలు కృషి చేయాలన్నారు. విద్యావిధానంలో మార్పులు రావాలనే నిపుణుల అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నానన్నారు.